


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శనివారం 17 మే 2025 4 పేజీలు



### ఇప్పటివరకు 7.92 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం సేకరణ పూర్తి

- మరో 40 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలుకు అవకాశం
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- వీ.సీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష





**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు తావు లేకుండా సాఫీగా సాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ లతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల స్థితిగతుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంత్రులకు వివరించారు. యాసంగిలో జిల్లాలో 4.91 లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని అన్నారు. దీనికి అనుగుణంగా ఈ సీజన్లో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, 700 పైచిలుకు (మిగతా 2లో)

### గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో జోరుగా

# వరి ధాన్యం కొనుగోళ్లు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- రాష్ట్రం లో తృతీయ స్థానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో 2024-25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 62830 మంది రైతుల నుండి 776 కోట్ల విలువైన 3.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ తో రాష్ట్రం లో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానం లో నిలిచిందనీ తెలిపారు. దీంట్లో 1.62 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం,(మిగతా 2లో)

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

# పేదలకు వరం

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత

2లో

**సూర్య నిజాంసాగర్**



### మిస్సింగ్ మర్డర్ కేసును ఛేదించిన

# ఎల్లారెడ్డి పోలీసులు

- ప్రియుడితో కలిసి భర్త ను హత్య చేసిన భార్య...!
- సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్..!

**సూర్య ఎలారెడ్డి**

ఎలారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపేట్‌కు చెందిన షేక్ అహ్మద్ సాబ్ మిస్సింగ్ కేసు మర్డర్ గా పోలీసులు తేల్చారు. జనవరి 24న మిస్సింగ్ అయిన షేక్ అహ్మద్ సాబ్(47) కనబడుట లేదని అతని భార్యనే పోలీసులకు ఫిర్యాదు చేయగా నెలలు గడుస్తున్నా సమాచారం లేకపోవడంతో భార్యను విచారించడంతో మర్డర్ అయినట్లు గుర్తించినట్లు ఎలారెడ్డి సిఐ రవీంధర్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ జనవరి 24న షేక్ అహ్మద్ సాబ్ అనే వ్యక్తి కనిపించడం లేదని అతని భార్య పొలవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు(మిగతా 2లో)



### లింగంపేటలో డెంగ్యూ వ్యాధిపై

# అవగాహన ర్యాలీ




**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు వైద్యాధికారి రాంబాయి తెలిపారు. శుక్రవారం నేషనల్ డెంగ్యూ డేను పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన (మిగతా 2లో)

# లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాల పంపిణీ

**సూర్య మోర్తాడ్**

అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీ ద్వారా ఎంపిక చేసి, మొదటి విడతలో భాగంగా ఇందిరమ్మ పట్టాల పంపిణీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగుల నవీన్ అన్నారు. మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన 25 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం నవీన్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించిన తర్వాతనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందున అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు ఇవ్వాలని, ఆదేశాల మేరకు నిజాయితీగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాజకీయ ఒత్తిడీలు లేకుండా, ఇందిరమ్మ కమిటీల ద్వారా ఒకటికి పది సార్లు ఆలోచించి, నిజమైన అర్హులని తేల్చిన తర్వాతనే పట్టాలను ఇచ్చే కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. మండలం పరిధిలో ఇదివరకే లబ్ధిదారులను ఎంపిక చేసి ఆయా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్స్ ను అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి సమస్య తలెత్తలేదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దావ రవి, సాగర్, సంతోష్, శ్రీధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, నందం గౌడ్, లింబాద్రి, విజయ్, బిజీ, మహిపాల్, రమేష్, మణికంఠ, పోశన్న, తదితరులు పాల్గొన్నారు.



## 2025-26లో విద్యా సంవత్సరానికి
## అత్యుత్తమ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకై ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని 2025 26 విద్యా సంవత్సరానికి అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు డిసేబుల్డ్ విద్యార్థిని విద్యార్థులకు అత్యుత్తమ జూనియర్ కళాశాలలో ప్రవేశముల కొరకై ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవని మార్చ్ 2025లో 10వ తరగతి నందు 7 జిపిఏ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు మాత్రమే అర్హులు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాలు వసతి గృహములు ఆశ్రమ పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు మరియు ప్రభుత్వ మున్సిపల్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు డేస్ కాలర్ మరియు ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ జవహర్ నవోదయ విద్యాలయాలు విద్యార్థులు మరియు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదివిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు తేదీ 17 5 2025 నుండి 31 5 25 వరకు ఈ పాస్ వెబ్సైట్లో https//తెలంగాణాపాస్. cgg. గవర్నమెంట్. in ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు మరియు దరఖాస్తు తో పాటు ఈ క్రింద తెలిపిన ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను 10వ తరగతి పాస్ మెమో కులము మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మీ సేవ ద్వారా పొందినవి బ్యాంకు పాస్బుక్ ఆధార్ కార్డు నెంబర్ రేషన్ కార్డు నెంబర్ వివరములు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహముల విద్యార్థులు మూడు సంవత్సరములు బోనఫైడ్ ధృవీకరణ పత్రములు జతపరచవలెను విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్స్ 4వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆన్లైన్లో ఈపాస్ వెబ్సైట్ నుండి దరఖాస్తు చేసుకోవచ్చును విద్యార్థులు ప్రాధాన్య క్రమంలో మూడు కళాశాలలను ఎంపిక చేసుకోవచ్చును దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత ఈపాస్ సిస్టం ద్వారా విద్యార్థులు ఎంపిక ఆటోమేటిక్గా జరుగును మరియు కళాశాలలు విద్యార్థులకు అలాట్ చేయబడునని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



## సాలూరాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూర మండలంలోని సాలూర గ్రామంలో శుక్రవారం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన అయిన లబ్ధిదారులకు బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి వద్ద మండల అధికారులు, అధికార పార్టీ నాయకులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో గవర్నమెంట్ ప్లాన్లో ఉన్న 400-600చదరపు మీటర్లలో ఇల్లు కొలతల ప్రకారం ముగ్గు వేశారు. దీనికి మించి ఒక ఫీట్ తగ్గిన ఒక ఫీట్ పెరిగిన డబ్బులు రావని ప్రభుత్వ ఆదేశం మేరకు చెప్పినట్టుగా కట్టుకుంటేనే డబ్బులు సరైన టైంలో వస్తాయని సాలూర మండలం ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సాలూర గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో సాలూర మండల్ ఎమ్మార్వో శశిభూషణ్, సాలూర మండల ఎంపీడీవో శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ శివ సాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సాలూర మండల అధ్యక్షుడు మందర్న రవి, సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లే రమేష్, సురేష్ పటేల్, మైదాప్ నాగరాజు, డిస్కో సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సాలూర గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కమీషనరను కలిసిన - జైలు సూపరింటెండెంట్

**సూర్య -మోపాల్,**

నేడు జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను నిజామాబాద్ జిల్లా సెంట్రల్ జైలు సూపరిండెంట్ చింతల దశరథం మర్యాద పూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా సెంట్రల్ జైలు సూపరిండెంట్ చింతల దశరథం ను స్వాగతిస్తూ అభినందించారు.



## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**- మండల ప్రత్యేక అధికారి**

**సూర్య నిజాంసాగర్**



గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడా లన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, ఉపాధి హామీ పనులపై ఆమె సమీక్షించారు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు. అనంతరం నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ ఈ రోజు జాతీయ డెంగ్యూ దినోత్సవం అన్నారు. గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాల న్నారు.రానున్న వర్షాకాలంలో గ్రామాల్లో రోడ్లపై, ఇండ్ల చుట్టూ నీటి గుంతలు లేకుండా చూడాలన్నారు. గుంతలు ఉండడం వల్ల వర్షాకాలంలో కురిసిన వర్షాలకు గుంతలు నీటితో నిండిపోయి ఉండడంతో వాటిలో దోమలు వృద్ధి చెందుతా యని,. ఆ దోమలు ప్రజలకు కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలే అవకాశం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమలు కుట్టడం వల్ల వచ్చే వైరల్ జ్వరం అన్నారు.మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,శానిటేషన్ చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజల ఇండ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు సూచనలు చేయాలని సూచిం చారు. గ్రామాల్లో వచ్చే వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు ఈ సమావే శంలో ఎంపీడీవో గంగాధర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ శివకుమార్, ఇందిర మ్మ ఇండ్ల డిఈఈ గోపాల్ గోపాల్. పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**సూర్య - మోపాల్,**



గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందుతు లను టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్ట్ చేశారు. విశ్వసన నీయా సమాచారం మేరకు డిస్ట్రిక్ ట్రాన్స్ పోర్ట్ నిజామాబాద్ సీఐ సీఎచ్ విలాష్, ఎసై సింధు, ఆధ్వర్యంలో నవీపేట్ రైల్వే స్టేషన్ శివాజీ చౌక్ వద్ద తనిఖీలు చేపట్టారు. దర్యాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, ఖురేషి చోటు మీయా అనే ఇద్దరు వ్యక్తుల వద్ద క్యారీ బ్యాగుల్లో ఒక్కొక్కరి వద్ద 200 గ్రాముల చొప్పున మొత్తం 400 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నారు. నిందుతులను అరెస్ట్ చేసి నిజామాబాద్ పోలీసులకు అప్పగించారు. దాడుల్లో సిబ్బంది చెంద్రమోహన్, నీలిమరాజు, కిరణ్ కుమార్, నర్సయ్య చారి, సాగర్ రావు, సలీమ్, భూమేశ్వర్, గోపి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

**- మున్సిపల్ కమిషనర్**

**సూర్య - మోపాల్,**



నగరంలో డ్రైనేజీలతో పాటు డీ-54,కెనాల్ ను ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయాలని పారి శుధ్య కార్మిక లకు నిజామా బాద్ మున్సిపాల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచిం చారు. నగరంలోని పలు ప్రాంతాల ను శుక్రవారం ఆయన సందర్శిం చారు. వచ్చే వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎఎంసీ జయకుమార్. ఇన్ ఛార్జి మున్సిపల్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,బీర్కూర్.**



బీర్కూర్ మండలంలోని దామరాంచ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ లో నాలుగు లక్షల రూపాయ లు మంజూరు కావడంతో గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని ఆయన తెలిపారు. పనులు నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దొంతురం గంగారాం, బోయిని హనుమాన్లు, లక్ష్మీనారాయణ, కాశీరాం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్ లో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం అవగాహన

**- డెంగ్యూ వ్యాధిని తరిమి కొడదాం**

**- డాక్టర్ సృజన్ కుమార్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**




నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు స్థానిక వైద్యాధికారి సృజన్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ..డెంగ్యూ సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగకపోతే మరణాలకు దారితీస్తుందన్నారు. దోమలు పెరుగుదల అరికట్టే విధానం, డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర వాటిపై వైద్యాధికారి సృజన్ కుమార్ వివరించారు. దోమకాటు వద్దు-దోమతెరలు ముద్దు, పరిసరాల శుభ్రత-ఆరోగ్యానికి తొలిమెట్టు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మురళీకృష్ణ ,అశ్వక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా

**- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారతదేశంలో ఈ దేశ కార్మికులకు కర్షకులకు రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ జాతీయస్థాయి ట్రేడ్ యూనియన్ సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి వేల సంఖ్యలో దేశ ప్రజలు ఎక్కడికక్కడ పాల్గొని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది కానీ భారతదేశంలో నెలకొన్నటువంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల ఈనెల అంటే మే 24 జరగాల్సిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 నాడు ఈ సమ్మెను జరపాలని నిర్ణయించడం జరిగింది కాబట్టి ఈ జిల్లాలో కార్మికులు రైతులు కర్షకులు ఈ విషయాన్ని గమనించి జూలై 9న జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో తమరు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నాం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకట్ గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనార్టీ పాఠశాల కాలేజీలకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ రక్షితమానం చేతుల మీదుగా తెలంగాణ మైనార్టీ సంస్థలోని స్కూల్స్లో ఐదవ తరగతిలో మరియు కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మైనార్టీ మరియు నాన్ మైనార్టీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనవని తెలిపే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మైనార్టీ పాఠశాలలు మరియు కాలేజీలో ఐదవ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గల సదా అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని తమ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ దయానంద్ ఆర్ ఎల్ వై కిరణ్ గౌడ్ మరియు ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- డాక్టర్ రోహిత్**

**సూర్య, నిజాంసాగర్**



వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు. శు క్రవారం నిజాంసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు.రానున్న వర్షాకాలం దృశ్య గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ముందు జాగ్రత్తగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్ల సహకారంతో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు సిబ్బంది ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు మధుసూదన్, వెంకటనారాయణ, హెల్త్ సూపర్వైజర్ ఎలిజబెత్, చంద్ర కుమారి, పిట్లం నిజాంసాగర్ మండలాలకు సంబంధించిన ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## పిల్లలకు కంటి పరీక్షల నిర్వహణ

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండలంలోనిఆరేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో RBSKవైద్య బృందం ఆధ్వర్యంలో అంగన్వాడి లోని ఆరు సంవత్సరాల పిల్లలందరికీ కంటి పరీక్షల నిర్వహణ మరియు సమస్య ఉన్న వారికి చుక్కల మందు మరియు రిఫరల్ చేయడం జరిగింది అని RBSK డాక్టర్ల బృందం తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ హరీష్ డాక్టర్ దివ్యభారతి ఏఎన్ఎం నీరజ స్వప్న ఫార్మసిస్ట్ మరియు కంటి వైద్యులు రవీందర్ పటేల్ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ


**సూర్య, నవీపేట్**



జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారిని కావ్య ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలతో పాటు రోగులకు అవగాహన కల్పించి ఆరోగ్య సిబ్బందితో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగాల బారిన పడినప్పుడు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. దోమ కుట్టిన తర్వాత మూడు నాలుగు రోజులకు విపరీతమైన జ్వరము, తలనొప్పి, కంటి వెనకాల నొప్పి, కండరాలు కీళ్ల నొప్పులు, వాంతులు, విరోచనాలు, కడుపునొప్పి తదితర లక్షణాలతో బాధపడుతూ ఉంటారని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవళిక, కిషన్, రత్నకుమారి, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పీ చైర్మన్

**సూర్య, నిజాంసాగర్**



మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు లు పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ,సందీప్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ కుమార్, బాబు మియా, మాజీ సర్పంచ్ కె అంజయ్య, రమేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ హైమద్, మహమూద్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి ఖుర్దులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో శుక్రవారం ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో నరేష్ మార్కౌట్ ఇచ్చి భూమి పూజ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారం గానే ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, గ్రామ పెద్దలు గొల్ల కాశీరాం,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శేఖర్,ఉపాధ్యక్షుడు సాయిలు, యూత్ అధ్యక్షుడు సంతోష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సురేందర్ గౌడ్, నవీన్, పోచయ్య, పద్మ,సావిత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానుచందర్ గౌడ్, అంజయ్య, సురేందర్, రాజు, హరీష్, కళ్యాణ్,వంశీ, రాము,గ్రామస్తులు స్వామి గౌడ్,కిష్టయ్య,లింగం, స్వామి, విట్టల్, నారాయణ, సాయిలు,సిద్ధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నిరుపేదలకు సొంతింటి కల సహకారం: గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు పోసి పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని, ఇన్ని సంవత్సరాల పాటు గుడిసెలలో నివాసమున్నవారు త్వరలో సొంతింటిలోకి వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా ఎన్నారై సెల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ,డీసీసీబీ డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలుసుకుల మమతా సత్యం, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రకాష్ గౌడ్,జంగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్ల నరేష్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ గుడిసె బాబు,యూత్ అధ్యక్షుడు నేరడి బాబు,గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్,మాజీ వార్డ్ మెంబర్ రామస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాడి రవీందర్,చిన్ని బాలయ్య,ఆనంద్, సునీత, తస్లీమా బేగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీల స్వామి,కుమ్మరి లింగం, బాలయ్య,కార్తీక్, కొండం రవి,అమీన్, ప్రవీణ్ గౌడ్,నరసింహులు బాలయ్య,రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమల్లారెడ్డిలో వరి ధాన్యపు కొనుగోళ్ళు పూర్తి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని ఆరు గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో 100% కొనుగోళ్ళు పూర్తి కావడం అభినందనీయమని, జిల్లా సహకార అధికారి రామ్మోహన్ చెప్పారు. శుక్రవారం పెద్దమల్లారెడ్డి వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మండలంలోని 100% కొనుగోలు పూర్తి చేయడం పట్ల సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్ లను అభినందించారు. అలాగే కొనుగోలు పూర్తయినందున రోడ్లపై ఉన్న వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి నరేష్, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## డెంగ్యూ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**- మండల వైద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**

డెంగ్యూ, మలేరియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని వివరించారు. అలాగే డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యురాలు దివ్య, ఎం ఎల్ హెచ్ పి లు ప్రశాంత్, పూజ, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆరోగ్య సిబ్బంది హేమలత, సతీష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## నాగిరెడ్డి పేట్ లో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం అవగాహన

**- డెంగ్యూ వ్యాధిని తరిమి కొడదాం**

**- డాక్టర్ సృజన్ కుమార్**

**సూర్య , నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు స్థానిక వైద్యాధికారి సృజన్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన్ కుమార్ మాట్లాడుతూ..డెంగ్యూ సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగకపోతే మరణాలకు దారితీస్తుందన్నారు. దోమలు పెరుగుదల అరికట్టే విధానం, డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర వాటిపై వైద్యాధికారి సృజన్ కుమార్ వివరించారు. దోమకాటు వద్దు-దోమతెరలు ముద్దు, పరిసరాల శుభ్రతే-ఆరోగ్యానికి తొలిమెట్టు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మురళీకృష్ణ ,అశ్వక్ అలీ తదితరులు పాల్గొన్నారు.